# కదిలితే ఎముకల్లో శబ్దం..?

డైలీ హెల్త్ డైరీ

హోమియో...



డాక్టర్ రాజశేఖర్,
ష్యూర్‌కేర్ హోమియోపతి

నా వయసు 70. నాకు షుగర్ కానీ వేరే ఎటు వంటి జబ్బులు కానీ లేవు. ఒకసారి చికున్ గున్యా వచ్చింది. అప్పటి నుంచి సన్నబడ్డాను. శరీరం కదిలితే ఎముకలు శబ్దం వస్తున్నాయి. ఎముకలు ఒకదానికి ఒకటి తగిలినట్లనిపిస్తుంది. మూత్రం ఎక్కువసార్లు వస్తుంది. హోమియోలో నివారణ తెలుపగలరు.

– వి.నాగభూషణం, కర్నూలు

నా వయసు 71. నాకు శ్వాసకోశ సమస్య ఉంది. దీనికితోడు క్రానిక్ బ్రాంకైటిస్ ఉన్నదని ఎక్స్‌రేలో తేలింది. దగ్గు, తెమడ ఎక్కువగా వస్తోంది. ఇది కాకుండా కడుపు మంటగానూ, తలనొప్పిగానూ ఉండి నిద్ర సరిగా పట్టడం లేదు. నాకు ప్రొస్టేటు ఉంది. దయచేసి నా సమస్యకు తగిన హోమియో మందులు సూచించవలసినదిగా కోరుతున్నాను.

– సుబ్బారావు, హైద్రాబాద్

మీకు చికున్‌గున్యా జ్వరం తరువాత రోగనిరోధక శక్తి మరింత క్షీణించడంతో పాటు ఆహారం సరిగ్గా తీసుకోక పోవడం వల్ల నీరసించి సన్నబడి ఉండే అవకాశం ఉంది. కాబట్టి వేళకు సరైన ఆహారాన్ని తీసుకోండి. 60 సం॥లు దాటిన వారిలో వయసు పైబడిన కొద్దీ ప్రొస్టేట్ గ్రంథి పెరుగుతుంది. దీనిని ''బినైన్ హైపర్ ట్రాఫీ ఆఫ్ ప్రొస్టేట్'' అంటారు. ఇది వయసు పైబడిన వారిలో సాధారణంగానే జరుగుతుంది. ఈ విధంగా పెరిగిన ప్రొస్టేట్ గ్రంథి మూత్రాశయంపైన ఒత్తిడి చేయడం వలన మూత్రం వృద్ధి చెందిన వెంటనే బయటకు రావడానికి మెదడు నుండి సంకేతాలు అందడం వల్ల మళ్లీ మళ్లీ మూత్రం వస్తుంది. ఈ సమస్యకు హోమియో మందులు వాడితే చాలావరకు కంట్రోల్‌లో ఉండవచ్చు. మీరు ఆర్నికా 200 సమస్యను బట్టి రోజుకి రెండు పూటలా వాడండి.

నా వయసు 69. సంవత్సరం క్రితం నాకు ఒక విధమైన చర్మవ్యాధి వచ్చింది. పాతగాయాల దగ్గర, అరచేతిలో, వేళ్లపైన నల్లగా కమిలి దురద ఎక్కువగా ఉంటుంది. డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించగా ఈ వ్యాధి 3–30 సంవత్సరాలకు వరకు ఉంటుందన్నారు. ఎక్కువ బాధలేదు కానీ ఎక్కువైతే ఇబ్బందిగా ఉంటుంది. అలోపతి మందులు 6 నెలలు వాడాను. ఫలితం లేదు. హోమియోలో నా సమస్యకు మందులు ఉన్నాయా? ఉంటే ఎలా వాడాలో తెలుపగలరు.



– సత్యబాబా, యాడికి

'లైకెన్ ప్లానస్' అనే చర్మవ్యాధి 'ఆటో ఇమ్యున్ డిజార్డర్' అంటే రోగనిరోధకశక్తిలో మార్పులు, కొన్ని రకాల రక్తపోటు మందులు, గుండెకు సంబంధించిన మందులు, దంతాలకు 'మెటల్ ఇంప్లాంట్స్' వేసుకోవడం వల్ల రావచ్చు. అనువంశికంగా కూడా రావచ్చు. హెపటైటిస్ ఉన్నవారిలో కూడా లైకెన్ ప్లానస్ కనపడుతుంది. కారణాన్ని బట్టి చికిత్స అవసరం ఉంటుంది. ఈ వ్యాధిని హోమియో చికిత్స విధానంలో కాన్‌స్టిట్యూషనల్ పద్ధతిలో మాత్రమే పూర్తిగా తగ్గించవచ్చును. తాత్కాలిక మందుల వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. కాబట్టి మంచి హోమియో వైద్యుని సంప్రదించండి.

నాకు శరీరం మీద, పొట్టలో చిన్న కణుతులు ఉన్నాయి. అవి పెద్దవి అవుతున్నాయి. హోమియోపతి డాక్టర్‌ని కలిస్తే అవి తగ్గించలేము కాని ఇంకా పెరగకుండా మందులు ఉన్నాయి అన్నారు. అది నిజమేనా? ఉంటే అవి ఎలా వాడాలో తెలుపగలరు.

– వి. రాంబాబు, విజయవాడ

మీ శరీరంపై కణుతులుగా ఉన్న వాటిని లైపోమా అంటారు. ఇవి ఎందుకు వస్తాయన్నదానికి సరైన కారణాలు లేవు. ఒక్క లైపోమా కణితిని సర్జరీ ద్వారా తొలగించడం వల్ల మరింత ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుంది. హోమియోలో ఇటువంటి కణుతుల కొరకు మందులు ఉన్నప్పటికీ అందరి విషయంలో ఒకే విధంగా పనిచేసి తగ్గిస్తాయని చెప్పలేము. ఈ లైపోమాల వల్ల శరీరానికి ఎటువంటి హానీ ఉండదు. కనుక వాటిని ఎక్కువ పట్టించుకోకపోవడం మంచిది. మీరు కాల్కేరియా ఫ్లోర్ 6గి పొటెన్సీలో రోజూ రెండు పూటలా రెండు టాబ్లెట్ల చొప్పున వాడుతూ 10 రోజులకు ఒక డోసు తూజా 30 వాడండి.